# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



**Visit TFAS Home Page http://www.tfas.net September – October 2005**


Telugu Fine Arts Society (TFAS)
c/o Dr. Ramakrishna Seethala
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550



PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901


Return Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

- **Granite**
- **Slate**
- **Travertine**
- **Marble**
- **Ceramic**
- **Tumbled Stones**
- **Porcelain**
- **Onyx**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

- In-House Designers
- Free Estimates
- Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 22 సంచిక : 5

సెప్టెంబరు - అక్టోబరు 2005



**Board of Trustees 2004 & 2005**

**President**
***Dr. Ramakrishna Seethala***
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
***Dr. Premanand Nandiwada***
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
***Dr. Sunita Kanumury***
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
***Dr. Rathnam Chaguturu***
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
***Dr. Janani Krishna***
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
***Mrs. Madhavi Vemuri***
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
***Mr. Pingali Subba Rao***
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
***Mrs. Manju Bhargava***
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
***Mr. Sudhakar Rayapudi***
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala-Production Support; Mrs. Radha Kasinadhuni-Essays & Community News; Syamala Dasika-Stories; Viadehi Sasidhar-Poems
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao.


## మా మాట

తెలుగుజ్యోతి ఖర్చులకి ప్రకటనల (ads) వలన వచ్చే దాయం మనకు ముఖ్యం. ఈ ads తమ వ్యాపారానికి అంత ఉపయోగం ఉన్నా, లేకపోయినా కొంతమంది మనకు సహాయం చేయడానికి ads ఇస్తున్నారు. వీరికి ధన్యవాదాలు.

అయితే సగం పేజీలు ads తో నిండుతున్నాయి. ఇక తె.క.స. వార్తలు, విశేషాలు వేయగా తెలుగు రచనలకు 15పేజీలు మాత్రమే మిగిలుతాయి. ఈరచనలను కూడా చదవడానికి కొంతమందికి కుదరక పోవచ్చు, మరికొందరికి ఈపేజీలు తక్కువ అనిపించవచ్చు.

ఒక సలహా: ప్రకటనలు ఇచ్చేవాళ్ళెవరైనా తమ పేజీలో సగం వారి ad కి, మిగిలినసగం రచనలకు వినియోగించడానికి అనుమతిస్తే మనరచనలకు మరికొన్ని పేజీలు వస్తాయి. మీ ad క్రింద "This space is sponsored by..." అని మీపేరు రాస్తాము. దీనివలన మీ ad విలువ పెరుగవచ్చు. ఈసలహా నచ్చితే పాల్గొనడానికి ముందుకురండి.

ఈపత్రికలోని 'అమెరికాలో తెలుగు సంఘాలు' వ్యాసం మీద మీఅభిప్రాయాలు రాయండి.

- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| TFAS Accounts -- | 5 |
| అమెరికా ఇల్లాలి ముచ్చట్లు - శ్యామల దశిక | 7 |
| మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాథం | 10 |
| హోమం - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 14 |
| TFAS Letter to Hariprasad's Family | 14 |
| వందేగురు... ఆర్. కృష్ణమూర్తి | 16 |
| కరెంటుపోతే.. గవరసాన సత్యనారాయణ | 19 |
| Happy A,B,C Day!-Murty Bhavaraju | 22 |
| అత్తగారు/అమెరికా - రాధ కాశినాధుని | 23 |
| Tennis - Rathnam Chaguturu | 26 |
| TFAS Deepavali Flyer | 27 |
| స్వప్నపేటిక - వైదేహి శశిధర్ - | 29 |
| ఉషస్సంధ్యలు - అయ్యగారి లలితాంబ - | 29 |
| అసంపూర్ణపద్యం - విన్నకోట రవిశంకర్ | 29 |
| Membership - Matrimonial | 31 |
| అమెరికాలోతెలుగుసంఘాలు-పరిణం రావు | 35 |
| Pole Kili. – Gopal Nemana | 37 |
| Proud to be an Indian -- P.S. Rao -- | 37 |


**ముఖచిత్రం: దుర్గ - తురగా చలం**


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# *LIVINGSTON PEDIATRICS*



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

***RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P***

**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

***Affiliated with***

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
*www.livingstonpediatrics.com*

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

***Multi lingual staff***
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

## From the President.....

తెలుగు కళా సమితి సభ్యులకు నమస్కారములు.

మీఅందరికి వినాయకచవితి, విజయదశిమి, దీపావళి శుభాకాంక్షలు. ఈ పండుగలు సందర్భంగా అందరూ అయురారోగ్యలతో బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకుంటారని ఆశిస్తున్నాను. వేసవికాలం మీరందరూ అవుటుడోరు ఏక్టివిటీస్ ఎంజాయ్ చేసారనుకుంటాను. ఫాల్ రావడంతో స్కూళ్ళు తెరచారు. పిల్లలు మంచి ఇండోర్ ఏక్టివిటీస్‌తోను స్కూలువర్క్‌తో బిజీగా వుండి వుంటారు.

న్యూయార్క్‌లో ఆగష్టు 21న యఫ్.ఐ.ఏ. జరుపుకున్న సిల్వర్ జూబిలి ఇండియా డే పెరేడ్ లో తె.క.స. (టి.యల్.సి.ఎ. తో కలిసి) ఆంధ్రప్రదేశ్ ఫ్లోట్ లో పాల్గొనడం గొప్పవిశేషం. పెరేడ్ పొడుగున చూడడానికి వచ్చిన ప్రేక్షకులు ప్రోత్సాహం చూపించి ఆనందించారు. ఈ పెరేడ్ ఖర్చులకుగాను సునీత కానుమూరి, ప్రేమానంద్ నందివాడ కొంత విరాళములు అందచేసారు.

ఈ సమ్మర్ లో తె.క.స. ప్రప్రథంగా బాలబాలికలు, మెన్ (సింగిల్స్, డబుల్స్) కు టెన్నిస్ టోర్నమెంటు పెట్టి ప్రోత్సాహించింది. వాతావరణం కూడ బాగా అనుకూలంగా వుండటంవల్ల ఈ పోటీలలో పాల్గొన్న వారందరూ చక్కగా ఆడి బాగా ఆనందించారు.. ఈ టెన్నిస్ టోర్నమెంటు విజేతల బహుమతులకు గాను విరాళాలు ఇచ్చిన దాతలకు అభినందనలు.. ఈ టెన్నిస్ టోర్నమెంటు గురించి చాల కృషి చేసిన శ్రీ మునిరత్నం చాగుతూరుకు నా తరుఫున, తె.క.స. తరుఫున ధన్యవాదాలు. తె.క.స. దీపావళి కార్యక్రమం నవంబరు 12 న జరుపుకుందామని నిశ్చయమైనది. ఇప్పటినుంచి దీపావళి ప్రోగ్రాం వరకు ఎక్కువ టైం లేకపోవడం వల్ల నృత్య, పాటల కాంపిటీషన్లు వచ్చే ఉగాది కార్యక్రమంకి చేస్తామని మీకు తెలియజేస్తున్నాము. ఈ దీపావళి ప్రోగ్రాంకు విందుభోజనం, సాంస్కృతిక కార్యక్రమంలో మాజిక్‌షో, హాస్యనాటిక, నృత్యాలు, పాటలు, ఇంకా ఎన్నెన్నో ఐటంలు వుంటాయని తెలియజేస్తున్నాను. ఈ దీపావళి కార్యక్రమంలో పాల్గొనాలని అనుకునే ఉత్సాహపరులు పార్టిస్పేషన్ ఫారం (వెబ్ లో వుంటుంది) పూర్తి చేసి అక్టోబరు 24 లోపుల నాకు గాని, మంజుభార్గవకు గాని పంపండి.

**Please see the Deepavali flyer in this issue.**

తెలుగు జ్యోతి పత్రిక మీది. మీరు మీ స్వీయరచనలు, గేయాలు, జోకులు, కార్టున్లు, బొమ్మలు పంపి తెలుగు జ్యోతిని సప్పోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను. మీరు మాతో సహకరించి తెలుగు రచనలు మీరే టైపు చేసిపంపితే పత్రిక సంపాదకులకు చాలా వీలుగా వుంటుంది.

మరొక్కసారిమీ అందరికి వినాయకచవితి, విజయదశిమి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీమిత్రుడు, - రామకృష్ణ శీతాల

## From the Treasurer..... TFAS Accounts

### Ugadi Program
**Matawan-Aberdeen High school, Aberdeen, NJ**
**May 07, 2005**

| Description | Amount |
|---|---|
| Number of Tickets Issued (Sold + Complimentary) | 296 |
| **Income** | |
| Collections at the Door | $3346.00 |
| Vendor (8) Fees Received | $1025.00 |
| Andhra Book Sale Proceeds | $50.00 |
| Donation (for Alap)* | $250.00 |
| **Total income** | **$4671.00** |
| | |
| **Expenses** | |
| Auditorium (Hall Rental, Janitors, Ushers, Tips) | $1200.34 |
| Food (Andhra Bhavan) | $1100.00 |
| Paper supplies+Flyer Mailing | $219.00 |
| Audio Rental and Support | $300.00 |
| Ezekiel Dancers | $300.00 |
| Alap Musicians | $250.00 |
| Miscellaneous (Pickles, Buttermilk, etc | $44.95 |
| **Total Expenses** | **$3414.29** |
| **Net Income (Total Income-Total Expenses)** | **$1256.71** |
| *Donation by Sudhakar Rayapudi* | |

### Sunitha's Musical Show
**Middlesex County Voc. & Tech. High School**
**May 29, 2005**

| Description | Amount |
|---|---|
| **Income** | |
| Collections at the Door | $2162.00 |
| Vendor (1) fees Received | $151.00 |
| Andhra Book Sale Proceeds | $50.00 |
| Coffee and Beverage sale | $35.00 |
| **Total income** | **$2398.00** |
| | |
| **Expenses** | |
| Payment to Opticamedia | $1000.00 |
| Sulekha.com Advertisement | $50.00 |
| EBC Radio Advt | $500.00 |
| Auditorium (Hall Rental, Janitors, Ushers, Tips) | $1160.00 |
| Audio Rental and Support | $450.00 |
| Dinner for Artists | $155.00 |
| **Total Expenses** | **$3315.00** |
| **Net Loss (Total Income-Total Expenses)** | **$- 917.00** |

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***



**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# పూర్ మగాళ్ళు

- శ్యామల దేవి దశిక, North Brunswick, NJ

అసలు నన్నడిగితే మీ మగాళ్ళందరు పుట్టి అమాయకులు. మీరందరూ పేరుకు ఇంతలేసి చదువులైతే చదివారు కానీ, మీకు బొత్తిగా లోకజ్ఞానం లేదు. మాగురువుగారు, అదేనండీ "పురాణం" వారు అదేదో పుస్తకంలో రాసినట్టు అమెరికాలో ఆనందం ఎల్లవేళలా పొంగి ప్రవహిస్తూ వుంటుందీ జుర్రుకు తాగచ్చని మీరంతా పడి ఇక్కడకు వచ్చారు. అమెరికాలో సుఖాల్ని సులువుగా అందిపుచ్చుకోవచ్చనీ, డాలర్లను డ్రమ్ముల్లో నింపేసుకోవచ్చనీ మీ మగాళ్ళందరూ కట్టకట్టుకొని వచ్చారు. అమెరికాలో దర్జాగా కారులో, సూటుబూటూలో ఆఫీసులకెళ్ళి అలుపు-సొలుపు లేకుండా పని చెయ్యచ్చని పరుగులెత్తుకుంటూ వచ్చారు. కానీ అమెరికాలో ఇంటికొచ్చాక అంట్లు తోమాల్సివస్తుందని తెలీలేదు మీకు. పాపం కొత్తగా వచ్చిన సరుకని జాలిపడి ఇక్కడి వాళ్ళు చేసిన పొంపరింగు చూసి పొజిషన్ పర్మినెంటనుకున్నారు. కానీ అమెరికాలో ఏ క్షణానో అయినా ఉద్యోగంలో నుంచి పీకిపారేస్తారని తెలియని పిచ్చివాళ్ళు మీరు!. వెచ్చగా రగ్గు కప్పుకొని బయట పడుతున్న snow చూసి సంబరపడిపోయి గొప్పగొప్ప కవిత్వాలు రాసేసుకున్నారు. కానీ తర్వాత క్లీనింగు అనే కార్యక్రమం ఒకటి వుంటుందని కనుక్కోలేక పోయారు!. అమెరికాలో బేవార్సుగా బట్టరు కుక్కీలు, కోన్ ఐస్క్రీములు, చీజు కేకులు లాగించేయచ్చనుకున్నారు. కానీ తర్వాత బెల్టు సైజు ఇట్టే మారిపోతుందని బోధపడలేదు మీకు. అమెరికా వచ్చేస్తే కష్టపడకుండా కడుపులో చల్ల కదలకుండా కానిచ్చేయచ్చనుకున్నారు. కానీ ఇంటింటా కొలెస్ట్రాలు కొలువై కూర్చుంటుందని కనిపెట్టలేకపోయారు!.

అమెరికాలో లైఫ్ అంతా హాలీడేస్ లాగా "హాపీ హాపీ" అనుకున్నారు. కానీ హాఫ్ సెంచరీ దాటకుండానే హార్ట్ సర్జరీలకు హడావిడి పడాల్సివస్తుందని తెలియని అమాయకులు మీరు. అమెరికాలో మన పిల్లలు మహా తెలివిగల వాళ్ళని తెగ మురిసిపోయారు. కానీ ముందు ముందు వాళ్ళు తికమక పడతారని తెలుసుకోలేకపోయారు. విదేశాలనుంచి వచ్చారని మన వాళ్ళందరూ ఇచ్చిన VIP treatment చూసి ఫర్ ఎవర్ ఇలాగే చేస్తారనుకొని పదేపదే పరుగులెత్తారు!. కానీ ఇండియాలో ఈగల బాధకన్నా "అమెరికా అతిథుల బాధ" ఎక్కువగా వుందని అర్థం చేసుకోలేని అజ్ఞానులు మీరు. ఇండియా వదిలేస్తే గుళ్ళు-గోపురాలకెళ్ళే గొడవ వుండదనుకున్నారు. కానీ అమెరికాలో ఆమడకొక్క ఆలయం వెలిసే అవకాశాన్ని అండర్రెస్టిమేటు చేసారు! అమెరికాలో వయసులో వున్నవారికి లైఫ్ వుల్లాసంగా వుటుందని ఊహించగలిగారు. కానీ వృద్ధాప్యంలో ఎలా వుంటుందో వీసమంత కూడా విచారించలేదు.




అప్పట్లో మీరందరూ అమెరికాలో వుండే ఆనందం గురించి ఆలోచించారే గానీ అమెరికాలో వుండే అవస్థల గురించి తెలుసుకోవడం అనవసరమనుకున్నారు. గ్రాస్ ఈజ్ గ్రీనర్ ఆన్ అదర్ సైడ్ లాగా అమెరికా వస్తే అందలం ఎక్కచ్చని ఎగురుకుంటూ వచ్చిన మీరంతా అమెరికా వచ్చి అడుసులో పడ్డారు! బ్రహ్మదేముడు మీ అందరికి బ్రహ్మాండమైన బ్రెయిన్స్ అయితే ఇచ్చాడు గానీ, బుర్రలు మాత్రం ఇవ్వలా. అందుకే నాకు మీ మగాళ్ళందర్నీ చూస్తే బోలెడంతజాలి! ఏమిటీ అంటున్నారూ, నాకు రాను రాను బొత్తిగా భయం లేకుండా పోతోందా?



# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE
PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

## మెఱపులు: ఆదర్శము, దర్పణము, ఆదేశము

- వేమూరి వేంకట రామనాథం, న్యూయార్కు

మనకు మూడు పవిత్ర గ్రంధాలున్నాయి. వాటిని కావ్యా లనండి, ఇతిహాసాలనండి; ముఖ్యమైన విషయమేమంటే అవి తెలుగు వారికే కాక యావద్భారతదేశానికి తలమానికములైన విరచనలు. దాదాపు అన్ని భాషలలోను అనువదింపబడినాయి. అవి వ్రాసినది వాల్మీకి, వ్యాసుడు - ప్రతిభయే ఊపిరిగా బ్రతికిన ఋషి వర్యులు.

వాల్మీకిది తొలుత రచన: రామాయణం. ఈకథ తెలియని భారతీయుడుండ డనుకుంటాను. ఇక్కడే కాదు, థైలాండు, ఇండొనీషియాల వంటి దూరదేశాలకు కూడ ఆకథ పాకింది.

మిగత రెండు వ్యాసుడు వ్రాశాడు: మొదటగా మహా భారతం, తరువాత భాగవతము.

ఈమూడు రచనలను పురస్కరించికొని యెన్ని గ్రంధాలు వెలువడినాయో, వెలువడుతున్నాయో! (నేను వ్రాసిన "రామాయణ స్మృతులు" ఒక యిటీవలి ఉదాహరణ. కొన్ని యేండ్ల క్రింద శ్రీవిశ్వనాధవారు వ్రాసిన "శ్రీమద్రామాయణ కల్పవృక్షము" తొలి పునాదులు ప్రాకి తిరిగి చిగిర్చిన అపురూప వృక్షము)

ఈ మూడు గ్రంధాలు జాగ్రత్తగా చదివి మననం చేసికొన్న వారికి ఒక సమాపన - అంశం గోచరమవుతుంది, అని నాఅభిప్రాయం. అవి మానవ జీవితానికి పెనవేసికొన్న వవటం చేత, ఈ నాటికి కూడ ఆ మూడు రచనలు-కథలు - నిత్యనూతనంగాను, నిరంతర పూర్ణిమా ద్యుతివంతంగాను విలసిల్లుతున్నాయి. ఆ కథలు బాగా అర్థం చేసికొన్న వారికి, ఈ మూడింటిలోని మానవ జీవిత సందేశం లో వాటికి గల వ్యత్యాసాలు అర్థం కాకపోవు. అవి కొంతగా సూచించ టమే యీ వ్యాస - ఉద్దేశ్యం.

రామాయణం - ఒక్క మాటలో చెప్పవలెనంటే మానవుడు ఎలా బ్రతుక వలెనో తెలుపుతుంది. అనగా జీవితంలో ఏదో ఆదర్శం ఉండాలి, ఆ ఆదర్శంకోసం బ్రతుకాలి, అన్న సూత్రం ఆగ్రంధం - ఆకథ - ప్రవచిస్తుంది. అందఱకు తెలిసిన కథయే కాబట్టి, లేడి దాట్లుగా నివేదిస్తాను. శ్రీరాముడు అందలి కథానాయకుడు. ఉత్తమ జీవితం ఎలా సాగించాలో సాగించి చూపించిన మహామహుడు. కొడుకుగా తండ్రి మాట చెల్లించాడు, ఎన్నికష్టాలకు అది దారి తీసినా. అందుకే ఆయనకు "ఏకవాక్కు" "సత్యవాక్పరిపాలకుడు" అన్న బిరుదు నిలిచి పోయింది. తండ్రి చనిపోయిన తరువాత, తమ్ముడు భరతుడే - తనకు రాజ్యం వద్దు అని ఎంత వాపోయినా- చివరకు తన పాదుకలు -భరతుని పోరుపడలేక - ఇచ్చాడుగాని, తాను తిరిగి పోలేదు. పదునాలుగు సంవత్సరాలు దాటే వఱకు! సింహాసనం పొందిన భరతుడే ప్రాధేయ పడ్డాడు గదా, తిరిగి అయోధ్యకు తాను పోకూడదా? కూడదు, తాను తండ్రికి -అప్పటికి మృతుడైన వానికి -ఇచ్చిన మాట. పితృవాక్య పరిపాలన అన్న విధేయత అనే నాణానికి తండ్రి మాట ఒక వైపు, తన బాస మఱొకటి. ఈరెండు తు.చ. తప్పకుండా నిర్వర్తింప బడినాయి. ఇది సమస్త ప్రజకు సర్వ జగత్తులోను పనికి వచ్చే ఆదర్శం.

ఈ ఆదర్శ ప్రతిష్ఠ రామాయణంలో ఇంతటితో ఆగలేదు. సహధర్మచారిణి అన్న పదానికి, పదవికి ప్రతిష్ఠావంతంగా సీత ప్రవర్తించింది. నిజానికి శ్రీరాముడు తడబడుతుంటే, తనే భార్య యొక్క స్థానం గూర్చి ఉపన్యసించి శ్రీరాముని ఒప్పించి, అరణ్యానికి ప్రయాణ మయింది. తరువాత ఎన్ని కష్టాలు పడ్డదో! అశోకవనం లో నిరంతరం రామ నామ జపంతోనే కాలం గడిపింది. భార్యగా ఇదొక ఆదర్శం.

చెప్పుకు పోతే యింకా కథ భాగాలు ఉన్నాయి. ఒక ముఖ్య మయినది భరతుని ప్రవర్తన. రాజ్యం ఎలాగో చేజిక్కింది గదా అని ఉబలాట పడ లేదు, ఎలాగయినా శ్రీరాముని తిరిగి అయోధ్యకు రప్పించాలని ప్రయత్నించాడు.

పైన మనం తెలిసికొన్న రాముని ఆదర్శం మూలంగా తన కోర్కె వ్యర్థమై బాధ మాత్రం మిగిలింది. పాదుకలు తల మీద పెట్టుకొని శ్రీరాముని పేరిట మాత్రం తాను దైనందిన పరిపాలనచేయ బోయినాడు. అంతే కాదు, "అన్నా, నీవు సరిగా పదునాలుగు ఏండ్లు దాటిన మఱునాడు అయోధ్యకు తిరిగి రాకపోతే, నేను ఆత్మార్పణం చేసి కొంటాను" అని ప్రతిజ్ఞ చేశాడు. ఇది యెంత నిర్మలమైన ప్రతినయో చూడండి: శ్రీరాముడు తిరిగి వచ్చేప్పుడు భరద్వాజముని ఆశ్రమంలో ఆగవలసి వస్తే, పదునాలుగేండ్ల లెక్క దాటి పోతున్నదే అన్న భయంతో, హనుమంతుని పంపాడు "చెప్పు నేను దారిలో ఉన్నా" నని. రామాయణం ఆదర్శ జీవిత సూచకం. మనిషి నిర్మలంగా స్వచ్ఛమైన మనస్సుతో, త్రికర్ణ శుద్ధితో తన జీవిత ప్రయాణం ఎలా సాగించ వలెనో నిరూపించే సూచంటురాయి.

ఇక మహాభారతానికి వద్దాం. దానిలోని మూలకథ - అందఱకు తెలిసినదే - దాయాదులు రాజ్యంకోసం పోరాడి సంధి మార్గంలో తీర్చుకొనలేక యుద్ధం చేస్తారు. ఒక పక్షం గెలుస్తుంది, రెండవ పక్షం సర్వనాశనం పొందుతుంది.

ఇది మన దైనందిన జీవితంలో ఎంత తఱుమగా చూస్తూ ఉండము? పల్లె టూళ్ళలోని పొలం పంపకంలో ఎన్ని ఎగుడు దిగుడులు వస్తూ ఉంటాయో! తెగక వ్యాజ్యాలకు ఎంత కాలం ధనం వ్యర్థం చేస్తారో! ఈ మధ్యనే 'అంబానీ' మొదలైన బుద్ధివంతులనుకున్న వ్యాపారవేత్తలలో మనస్పర్థలు వచ్చి వ్యాపార సంస్థలను పగుల కొట్టుకొనటం మనం గమనిస్తున్నాముగదా. మఱొక యీనాటి చిరపరిచితమైన సమస్య. నీయింటిలో అద్దెకో, దయతోనో ఉండనిచ్చిన వ్యక్తి క్రమంగా అందులో పాతుకు పోయి "ఇది నాదే" అనటమో, "లేస్తాను గాని, వేచియుండాలి" అని నీజీవిత కాలమంతా దాటి వేయటమో మనం గమనిచటంలేదా? చివరకు కోర్టుకు పోయో - యుద్ధం లాంటిది - నిజంగా యుద్ధం చేసి దౌర్జన్య ప్రయోగం చేసియో నీయిల్లు నీవు దక్కించుకోవలసి వస్తున్నది. ఇలాంటి సన్నివేశాలు ఎంత తఱుమగా సంభవమవుతున్నాయో!

నేటికి ముందుగా దృష్టి సారించిచూతాం. రాజులస్థాయిలోనే ద్వేషాలు పెరిగి సర్వనాశం పొందారు గదా! పృథ్వీరాజు, జయచంద్రులు ఒక ఉత్తమ ఉదాహరణ. అంభికి పురుషోత్తమునిపైగల ఈసు మఱొక ఉదాహరణం.

మహాభారతంలో ముఖ్య ఇతివృత్తం అలాఉంచి, దానికి నలుప్రక్కల గల చిలవలుపలవలు గమనించుదాం. మన దైనిక జీవనానికి అవియెంత చేరువగా ఉన్నాయో విశదమవుతుంది.

దుర్యోధనునికి దక్కిన అపకీర్తికి బీజం గ్రుడ్డి తండ్రి ధృతరాష్ట్రుడు. అతడు కనులనే కాదు మనసులో కూడ గ్రుడ్డిగా ప్రవర్తించాడు. కారణం పుత్ర వ్యామోహం. మధ్యమధ్య అపకీర్తి ఆకాశం అంటు తున్నప్పుడు కొంత వెనుదిరిగి "క్షమాభిక్ష" పెట్టేవాడు. ఉ: పాండవులు తొలిసారి జూదంలో ఓడిపోయినపుడు. అంతే, తిరిగి - దాడిగుంటలో పిల్లి - కుమారుని తతంగాలను ఆపేవాడుకాదు. తన పుత్రప్రేమ, దుర్యోధనుని శత్రువైన భీమునిపైన ఈర్ష్య, ఆగ్రహం ఎంత అవశమైనా యంటే, చివరకు మురిపెంతో పిలిచినట్లు భీముని రావించి తన ఒడిలో కూర్చుండ పెట్టుకుని తనకున్న మహాద్బలంతో వానిని నలిపి పిప్పి చేయవలెనని కుతంత్రం పన్నాడు. ప్రక్కన ఇంత కన్న టక్కరి కృష్ణుడు ఉండబట్టి సరిపోయింది. అది కనిపెట్టి కృష్ణుడు ఒక ఇనుప భీముని కూర్చో పెడతాడు ధృతరాష్ట్రుని ఒడిలో. వాని గుడ్డితనము

ఇక్కడ సార్థకమయింది, వాని గుప్పిళ్ళలో ఇనుప బొమ్మ ముక్కలయింది, భీముడు ఇవతల క్షేమంగానే ఉన్నాడు.

అతి పతివ్రతగా బ్రతికిన గాంధారి - భర్త గ్రుడ్డివాడని తాను కూడ కనులుకట్టుకు బ్రతికింది జీవితాంతం - యుద్ధానంతరం వగపు పట్టలేక దీని అంతకు కారణం "నీవు" అని కృష్ణుని మీద విఱుచుకు పడింది; అంతేకాదు, కృష్ణునికి శాపం ఇచ్చింది. - మధురానగర నాశనం!

భీష్మద్రోణులను చూతాం. మహా ప్రజ్ఞావంతులు, ధర్మాధర్మజ్ఞులు, దుర్యోధనుని మంతనములు తప్పిదములని, నీచములని దృఢ విశ్వాసంగలవారు. అయితే సమయం వచ్చినప్పుడు గట్టిగా తమ ధర్మతులనం వక్కాణించేవారుకాదు. ఏలనంటే, "ఆరాజు ఉప్పు తింటూ ఆయన సేవలో ఉన్నాము గదా" అన్న స్వసమాధానం వలన! మానవ ప్రవర్తనా యంత్రం ఎంత క్లిష్టమయినదో చూడండి. యుద్ధంలో అజేయధాటితో పోరాడారు; పాండవులు వీరిని పరిమార్చలేక పోయారు. ఆవరుస అలా జరిగి పోయిందా అప్రతి హతంగా? లేదు. పాండవులు (ధర్మరాజు) పన్నాగానికి లోనై అస్త్రసన్యాసం చేసి హతులయినారు. అసలు విషయమేమంటే, ఆమంతనం వివరించినదే వారు!

మానవుని మనస్సులోని మలుపులకు ఇలాంటి ప్రవర్తనలెంత దగ్గఱగా ఉన్నవో చెప్పనక్కర లేదు.

ఇక సచ్ఛీలుడని ధర్మనిధియని పేరు పొందిన ధర్మరాజు ప్రవర్తన చూతాం. ద్రోణుని ధాటికి ఆగలేక, "వారిజాక్షులందు, వైవాహికముల లందు, ప్రాణవిత్తమాన భంగమందు" అబద్ధం ఆడవచ్చునన్న సామెతను అండగా చేసికొని "అశ్వత్థామ హతః" అని బిగ్గరగా ద్రోణుడు వినే టట్లుగా అరచి, తరువాత తన తృప్తికి మెల్లగా "కుంజరః" అన్నాడు. అతిదారుణ బాధలో చిక్కుకున్నవానికి ఏ నిచ్చెన దొరకినా సరే చాలు అన్నట్లున్నది యీచర్య. మనం ఎందఱను చూడటంలేదు, స్వలాభం కోసం ఏదో మోతాదులో అసత్యం పలికే వారిని! రాజకీయ రంగం తీసికొంటే, ఈ సంశయం ఇంకా దృఢం అవుతుంది.

ఉదాహరణలు పెంచనక్కరలేదు. మహాభారతంలో దాదాపు అన్ని ప్రక్కలవారు మాంతనాలకు చిక్కిన వారే; అవి ప్రయోగించినవారు కూడ. ఇది మన ప్రపంచలక్షణం అనుకుంటే మహా భారతం మనకు దర్పణం అని అంగీకరించాలి.

ఇక భాగవతం గూర్చి విశ్లేషించుదాం. భారతం వ్రాసిన పిదప వ్యాసుడు ఆనందతరంగాలలో ఓలలాడలేదు. ఆ రచన యెంత ఉత్కృష్టమయినా, ఆయన కల్పనా శక్తి అందులో ఎంత మహత్తరంగా ప్రతిబింబించినా, ఆయన హృదయంలో మాత్రం ఏదో దిగులు చెల రేగుతూనే ఉంది. తాననుకొన్నాడు "భారత మిషమున బలికితి వేదార్థ భావమెల్ల" కాని "హరికి యోగివరుల కభిలషితంబైన భాగవత విధంబు బలుకనైతి;" అంతే కాదు, విలపించాడు "మోసమయ్యె దెలివి మొనయదు మఱచితి" నని. వాని దుఃఖదైన్యంలో ప్రత్యక్షమయి నాడు మన విశ్వసంచారి, నారదుడు, "అంచితమైన ధర్మచయ మంతయు జెప్పితి వందులోన, నించించుక గాని విష్ణుకథ లేర్పడ జెప్పవు" అంటూ.

ఈ విధంగా వ్యాసుడు భాగవతం వ్రాసింది విష్ణు తత్త్వం ప్రపంచించటానికే. అందులోని అనేక కథలు ఈ మూలోద్దేశ్యానికి ఉదాహరణ ప్రాయములైన ఉపాఖ్యానాలు మాత్రమే.

వాటిలో అందఱకు చిన్ననాటినుండి తెలిసిన కొన్ని కథలను సూచిస్తాను. "గజేంద్ర మోక్షం" మనకు క్షుణ్ణంగా తెలిసినదే. ఏనుగు మొసలికి చిక్కి , విష్ణువును ప్రార్థిస్తుంది.

శా. లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, ప్రాణంబులున్
రావుల్ దప్పెను, మూర్ఛవచ్చె, తనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవేతప్ప నితః పరం బెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద, సం రక్షింపు భద్రాత్మకా!

అంతే. ఆవాయు సందేశం వైకుంఠం చేరిందోలేదో, "సిరికిం జెప్పడు, శంఖ చక్ర యుగమున్ జేదోయి సంధింపడు"; విష్ణువు దాని "ప్రాణావనోత్సాహియై" దూకి వచ్చాడు. స్వచ్ఛమైన ప్రార్థనకు, శరణాగతికి, విష్ణువు లోబడుతాడు, అన్న విషయం వ్యాసుడు తేట తెల్లం చేశాడు.

ప్రహ్లాదుని కథ మఱొక సర్వ విదితోపాఖ్యానము. తండ్రి రాక్షసంగా ఎన్ని బాధలు పెట్టినా విష్ణువు మీద తనకు గల భక్తి విశ్వాసాలు చెక్కుచెదరనట్లు నిలిచాడా బాలుడు. "ఎక్కడ ఉన్నాడు నీ విష్ణువు" అని గర్జించిన తండ్రికి చెప్పాడు.

క. ఇందుగల డందు లేడను
సందేహము వలదు , చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు......................"

అని నొక్కి వక్కాణిస్తాడు. బాలుడేకాని ఎంత వేదాంతం చెప్పాడు! ఎగతాళిగ హిరణ్యకశపుడు అదరించిన స్తంభం నుండి నరసింహ స్వామి రూపంలో బయల్వెడలి విష్ణువు ప్రహ్లాదుని రక్షిస్తాడు, దుష్ట శిక్షణ చేస్తాడు.

ఇలాంటి ఉన్నత ధ్యేయంతో భగవంతుడు "సంభవామి యుగే యుగే" అన్న సూక్తిని భాగవతం నిండా ప్రపచించాడు వ్యాసుడు.

భాగవతంలో ఏపుట తెఱచినా మనం ఎందుకు బ్రతుకుతున్నామో, ఎలా -ధ్యేయం సాధించవలెనో తెలియపఱుస్తుంది. అసలు ఆగ్రంథం మొదలు పెట్టటమే - పోతన పద్యాల రీత్యా - శ్రీకైవల్య పదంబు జేరుటకునై చింతించెదన్" అని. రెండవ పద్యం "వాలిన భక్తి మ్రొక్కెద నవారిత తాండవ కేళికిన్" అని, ఆరవ పద్యంలో "క్షోణీతలంబునన్ నెన్నుదురు సోకగ మ్రొక్కి నుతింతు" నని, 12వ. పద్యం, ఇంకా వివరంగా ...

గీ. "చేతులారంగ శివుని పూజింపడేని
నోరునొవ్వంగ హరికీర్తి నుడువడేని
దయయు సత్యంబు లోనుగా దలచడేని,
కలుగనేటికి తల్లుల కడుపు చేటు"

అని వ్రాశాడు.

ఇంతేకాదు, అంత బ్రహ్మాండమైన మహాభారతము వ్రాసిన వాడు:

క. "పలికెడిది భాగవతమట
పలికించు విభుండు రామభద్రుండట నే
పలికిన భవ హరమగునట
పలికెద వేఱొండు గాధ బలుకగనేలా"

అని ఘంటాపథంగా వక్కాణిస్తాడు.

మన బ్రదుకులు ఎందుకు అన్న ప్రశ్నకు సమాధానం కోసమై భాగవతంలో తడుముకొన నక్కఱ లేదు. ఏపుట తెఱచినా అది చూపుజారని నిశ్చ యాక్షరాలలో మన ముందు నిలుస్తుంది.

ఉ. సీ. కమలాక్షునర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వజిహ్వ
గీ. దేవదేవుని జింతించు దినముదినము.

సీ. కంజాక్షునకు గాని కాయంబు కాయమే?
పవనగుంభిత చర్మ భస్త్రిగాక
ఆ.వె. చక్రిచింత లేని జన్మంబు జన్మమే?

మానవుడు లౌకికంగా ఎంత ఉన్నతి పొందినా, వృధయే; వాంఛనీయం భగవదైక్యం. దానికి సూటి నిచ్చెన భక్తి, శరణాగతి. శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించిన గీతా సందేశం కూడ యిదే ఇదే భాగవతంలో గల ఆదేశం.

ఈవ్యాసానికి సమాపన వాక్యాలిలా చెప్పవచ్చు. రామాయణం మనం ఎలా బ్రదుక వలెనో తెలియపఱుస్తుంది. భారతం మనం ఎలా బ్రతుకు తున్నామో విశదం చేస్తుంది. భాగవతం మనం ఎందుకు బ్రదుకు తున్నామో వివరిస్తుంది. భారతీయ వాఙ్మయ మహావృక్షానికి - అంతే కాదు, భారతీయ సంస్కృతికే - యివి మూడు కదలని మొలకలు.

***

# S. V. Tech Inc.

SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES
143-02 45 Avenue, Flushing, NY 11355-3536
Tel: (718) 886 4077 Fax: (718) 886-7007
E-mail: svt2001@aol.com

- **Hiring Skilled & Experienced Software Consultants** with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation

**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*

**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions

**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*

**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers

**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards

**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- ☐ Affordable Quality Dental Care For Entire Family
- ☐ Special Courtesy For Patients Without Insurance
- ☐ Gentle Care for Sensitive Patients
- ☐ Personalized Care for All Ages
- ☐ Most Insurance Plans Accepted
- ☐ Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# ఆచారాలు - ఆంతర్యాలు: "హోమం"

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

అగ్నిలో వివిధ పదార్థాలను ముఖ్యంగా నెయ్యిని వేయటం "హోమం" అంటారు. 'హవనం' అనికూడా అంటారు. మన ఆచారాల్లో హోమానికి చాలా ప్రాధాన్యం ఉంది. యజ్ఞయాగాదుల్లో ముఖ్యకర్మ హవనమే. యజ్ఞమన్నా యాగమన్నా మనకి గుర్తుకు వచ్చే దృశ్యం - కొందరు ఋషులు గడ్డాలు పెంచుకొని అగ్ని చుట్టూ కూర్చొని ఏవో మంత్రాలు చదువుతూ చివర స్వాహా అంటూ అగ్నిలో నెయ్యి పొయ్యటం మాత్రమే. నిజానికి ఋషులు చేసిన యజ్ఞాలన్నీ ఆయా దేవతలను, అంటే ప్రకృతి శక్తులను, ప్రసన్నం చేసికోవటంకోసం చేసిన ప్రయత్నాలే. ప్రకృతి సహకరిస్తేనే మనిషికి మనుగడ. ప్రకృతి ప్రకోపిస్తే ప్రకంపనలే. ఇటీవలి కత్రీనా/రీటాల భీభత్సం వరకు అనేక ప్రకృతి ప్రకోపాల్ని మనం చూస్తూనేఉన్నాం. ప్రసన్నమైన ప్రకృతి ప్రశాంత జీవన సోపానమవుతుంది. దానికి ఋషులు చేసిన ప్రయోగాలే యజ్ఞాలు. వాళ్ళ ప్రయోగశాలలు ప్రశాంతమైన అరణ్యాలు, కొండగుహలూను. ప్రయోగ సంభారాలు అడవుల్లో దొరికే సహజ వస్తుజాలమే. వాయువుని వాయుదేవుడని, వానని వరుణదేవుడని, అగ్నిని అగ్నిదేవుడని, భూమిని భూదేవత అని ఇలా ప్రాకృతికమైన శక్తులన్నిటినీ దేవతా భావనతో ఉపాసించారు. దానికి ముఖ్య మార్గంగా యజ్ఞాన్ని - హోమాన్ని ఎంచుకొన్నారు. ఏ దేవతకి సమర్పించవలిసిన హవిస్సునైనా అగ్నిలోనే వేశారు.

అగ్ని 'పోస్టుమేన్ 'లాటివాడు. ఎవరు ఉత్తరం వ్రాసినా 'మెయిల్ బాక్స్' లోనే పెట్టేది. దాన్ని సక్రమంగా ఆ అడ్రస్సు (మంత్రం) ని బట్టిచేరవలిసిన చోటికి చేరుస్తాడు పోస్టుమేన్. చేరిన తరువాత దాని ఫలితాన్ని మనం పొందుతాం. దేవతలందరూ (ప్రకృతి శక్తులన్నీ) అగ్ని ద్వారానే హవిస్సు గ్రహిస్తారు. "అగ్నిముఖా వైదేవాః" అని శృతి వాక్యం. అగ్నియే ముఖం (నోరు) గా గలవారు దేవతలని అర్థం.

అగ్నికే ఎందుకంత ప్రాధాన్యత? తైత్తరీయోపనిషత్‌లో "తదాత్మన ఆకాశః సంభూతః, ఆకాశాద్వాయుః వాయోరగ్నిః, అగ్నేరాపః, ఆపఃపృధివీ ..." అంటూ సృష్టి క్రమం వర్ణించబడింది. సృష్టిలో పదార్థమే లేని రోజుల్లో అంతరిక్షమంతటా ఓ దివ్య తేజస్సు నిండి ఉండింది. అది కాస్తంత సర్దుకొని ఆకాశం (ఖాళీ) ఏర్పడింది. ఆ ఖాళీలో శక్తి పదార్థంగా మారగా వాయుఅణువులు ఏర్పడ్డాయి. వాటిలో కొన్ని క్రమేపి దగ్గరై అగ్నిగా మారాయి. కొన్ని మరీ దగ్గరై నీటిగా, మరికొన్ని మరీమరీ దగ్గరై భూమిగా ఏర్పడ్డాయి. సరే భూమిపై ఏకకణ జీవుల దగ్గరనుండి ఆధునిక మానవుడివరకు ఎన్నో పుట్టుకొచ్చాయి.

ఇంతకీ ఆకాశ-వాయువులు కంటికి కనబడవు. అగ్ని-నీరు-భూమి కనబడతాయి. పంచభూతాల్లోనూ కనబడని రెండిటికీ- కనబడే రెండిటికీ మధ్య నున్నది అగ్ని. ఇది కనబడుతుంది కానీ పట్టుబడదు. నీటిని, భూమిని ముట్టుకున్నట్లు ముట్టుకోగలం, కానీ పట్టుకోలేం. ఆకాశ-వాయు రూపాల్లో దేవతా శక్తులుంటాయి. జల-భూ రూపాల్లో ఉన్న ప్రాకృతిక పదార్థాలను మధ్యలో ఉన్న అగ్ని ద్వారా మాత్రమే ఆవలివారికి చేరవేయగలం. అదే యజ్ఞం. స్వరూపం హోమం. సరిగా చేరవేసే ఉపకరణాలు మంత్రాలు. సక్రమమైన స్వరంతో శబపౌనఃపున్యం (ఫ్రీక్వెన్సి ఆఫ్ సౌండ్) ఆధారంగా ఉచ్చరించబడిన మంత్రాలు ప్రకృతిలోని ఆయా శక్తులను మేల్కొలిపి- అంటే ఉత్తేజితం చేసి ఉపయోగపడేలా చేస్తాయి. ఆ మంత్రాలను దర్శించిన ద్రష్టలు ఋషులు. వారు రచయితలు కారు, ద్రష్టలు. అందుకే ప్రతీ మంత్రానికి ఓ ఋషి ఉండటాన్ని మనం గమనించవచ్చు. శబ్దజాలం యొక్క సక్రమమై పేర్పుడికి "ఛందస్సు" అని పేరు. ప్రతి మంత్రానికి ఛందస్సుంటుందందుకే. ఆయా పేర్పుడికి ఉన్న ప్రాధాన్యతను బట్టి ఆ మంత్రం ద్వారా గుర్తించగలిగే శక్తికి ఆ దేవత పేరు. మంత్రాన్ని ఉపయోగించే విధానం - వినియోగం, ఈ పదాలన్నీ ఉపాసనా రంగంలో ఉన్న వారందరికీ పరిచితాలే.

ఆయా దేవతలకు - మంత్రాలకు - పదార్థాలకు - ఫలితాలకు సంబంధ బాంధవ్యాలు మరోసారి.

---

## TFAS Letter to Hariprasad's Family

Sri Gollapalli Narayana Reddy Kalikiri, AP, India
Dear Sri Narayana Reddy Garu and Family,

Please accept our deepest condolences for the tragic demise of Hariprasad, your beloved son and a life so bright, on June 3, 2005 here in Princeton Junction, NJ. The Telugu community in the United States, especially the one in New Jersey State, was immensely grief stricken with this sad news, and grieved for our inability to help intime to avert this tragic loss.

When we learnt the sad news from Hariprasad's friends, Viswanath and Rajesh, The Telugu community came together quickly and generously to extend a helping hand. As an organization, and as individuals, we have a responsibility to try our best to help the grieving family to the extent we possibly can. Hariprasad's death touched our heart and soul in ways that we cannot yet fathom, and leaves us with daunting images that we just cannot forget. With the help of Telugu association of North America and its Foundation, Telugu association of Greater Delaware Valley, Telugu Literary and Cultural Association of New York, Telugu Fine Arts Society (TFAS) of New Jersey, Indian American Civic Forum (NJ), Sri Damodar Gedala, many friends of Hariprasad and a number of philanthropic minded individuals, TFAS was able to raise $16,479.00 to help your family during this time of immense economic hardship. While no amount of money can compensate for your personal loss, please accept the funds we have raised, and use it as you may deem necessary.

Telugu Fine Arts Society thanks one and all for their kindness and generosity. During this time of deepest sorrow, may our prayers bring you and your family peace and strength. As you know, time heals, and love endures! With Deepest Sympathy,

**- Dr. Ramakrishna Seethala President, TFAS**

# *VIJAYA CORALS*

***East Brunswick, NJ***

***Ruby, Emerald, Sapphire, 22ct Jewelry***

***Best Quality Red Italian Coral strands, Roses,***

***Pink Coral Strands, Roses, Jades, Jade leaves***

***Pearls, Gold Stone, Garnets, Lapis etc.,***

***Fashion Jewelry –***

***Necklaces, Earrings, Bracelets & Pendants***

**CALL - VIJAYA**

**TEL: (732) 257 - 1576, Toll Free:1 800 711-1033**

**E-mail:** vijaya@vcorals.com

**Website: www.vcorals.com**




Try our delicious ***North Indian, South Indian, Royal Hyderabadi and Andhra Specialties***.
We serve both Vegetarian and Non-Vegetarian entrées.
**EVENT PLANNING & CATERING for Weddings, Graduations, Birthdays, etc.**

Ganges Authentic Indian Cuisine, 33 Princeton-Hightstown Road (Route 571)
*Princeton Junction, NJ 08550; Tel: (609) 750-1550; www.gangesonline.com*

# వందే గురు పరం పరాం

- ఆర్. కృష్ణమూర్తి, రిటైర్డు జాయింటు డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆంధ్ర ప్రదేశ్

నగురోర్ అధికం తత్వం నగురోర్ అధికం తపః
తత్వజ్ఞానాత్ పరం నాస్తి తస్మై శ్రీ గురవేనమః

"నేను ఆంధ్ర విశ్వవిద్యాలయము" అనే పుస్తకాన్ని ఆచార్య వి.వి. రామనాధంగారు గురువాత్సల్యంతో అందించారు. చదివిన వెంటనే, గురు స్తోత్రంలోని శ్లోకము జ్ఞాపకము వచ్చినది. తస్మై శ్రీగురవే నమః అని నమస్కరించాను. ఈ పుస్తకం చదువుతున్నంత సేపూ, ఏదో ఒక తెలియని ఆనందం, అనుభూతి పరంపరలు రాసాగాయి. విశ్వవిద్యాలయముతో గురువుగారి అనుబంధం రెండు దశాబ్దాలలో (1938-1958) మొదటి మూడు సంవత్సరాలు విద్యార్థిగా, పిదప 17 సంవత్సరాలు అధ్యాపకునిగా (లెక్చరర్, రీడర్) ఎంతోమంది గురువుల మధ్య. నాకు కలిగిన ఆశ్చర్యమేమంటే రమారమి 65 సంవత్సరాల క్రితము జరిగిన వృత్తాంతము అతి రమ్యంగాను, వాస్తవికత తోను ఎలా వారు వ్రాయగలిగారని! ఈరోజులలో షష్టిపూర్తి నిండకుండగానే మాట తడబడడం, పేర్లు మరచిపోవడము, సంఘటనలో లీలగా మాత్రమే జ్ఞాపకము రావడము సర్వసామాన్యమైనది. వారిది కంప్యూటర్ మేధ అంటే, కంప్యూటర్ కూడా అప్పుడప్పుడు మొరా యిస్తుంది అనేవారు లేకపోలేదు. వీరి స్మృతి పథం ఎక్కడా చెక్కు చెదరలేదు. ఇది మహాచైతన్యం ఉన్న వ్యక్తులకేసాధ్యము. గురువుగారి పూర్వజన్మ సుకృతము.

ఇంతటి మహత్తర కృషిని అవలీలగా ఆరునెలల కాలము లో రచించి మనకు అందజేసిన గురువుగారికి, నామనోభావాలు వ్రాత పూర్వకంగా ఎందుకు సమర్పించుకో కూడదు? చంద్రుని కొకనూలు పోగులాగా. ఈచిన్న ప్రయత్నం చేసే ముందు నాదొక మనవి. మనలో కొంతమంది పనిపాట లేకుండా, భలే "థైరు" కొడుచున్నాడురా! కొట్టాడురా అనే నిరుత్సాహ పరిచే పదజాలం వాడేవాళ్ళు ఉన్నారు. అలాంటి అపనిందలకు దూరంగా ఉండాలనే నాసత్ సంకల్పం. యధార్థపరిస్థితులు ఒక్కసారి ఆలోచిస్తే, 75 సంవత్సరాలు వయస్సు గల ఈ పూర్వవిద్యార్థికి 85 సంవత్సరాలు వచ్చిన గురువుగారి దగ్గర నుంచి ఆశించేదేమిటి? ఆశీర్వచనములు తప్ప.

### కృతజ్ఞత, కృతజ్ఞతా భావాన్ని తెలియచేయడం

మన సంస్కృతికి మూల సిద్ధాంతం కృతజ్ఞత, కృతజ్ఞతాభావాన్ని తెలియచేయడం. ఇదే మరో విధంగా చెప్పాలంటే ఋణం తీర్చుకో వడమంటారు. ప్రధానంగా ఇది ఐదువిధాలు, అని చెబుతారు. దైవ ఋణం, పితృఋణం, గురుఋణం, అనుష్యఋణం, భూతఋణం. ఏ ఋణమైన కొంతమేరకు తీర్చుకోవచ్చునేమో, పితృణం, గురు ఋణం విషయాలలో తప్ప. ఇక్కడ మనము గురుఋణము గురించే సమీక్షిస్తున్నాము. అసలు గురువు అంటే ఎవరు? జ్ఞానంతో బరువెత్తిన వాడు. అంటే జ్ఞానతత్వమే గురువు. "తత్వజ్ఞానాత్" అక్షరశక్తిని ఆరా ధించడం వారికి వెన్నతో పెట్టిన విద్య. వారిలో ఇది స్కూల్ స్థాయి నుంచి గోచరిస్తుంది. అప్పటి నుంచి వారిలో నిరంతర అక్షరశక్తి ఉపాసనలో చూస్తాము. వారు ఎంత కృషి చేశారో ఎన్నెన్ని పరిసోధనాత్మకమైన గ్రంధాలు రచించారో, వ్యాసాలు ప్రకటించారో - వారి పరిభాషలో "అవి గుట్టలు, గుట్టలు"- ఇవి మనకు తెలియాలి అంటే ఆంధ్ర విశ్వవిద్యాలయమునుకు వెళ్ళి వారి పేరిట నెలకొల్పబడిన ప్రొఫెసర్ వి.వి. రామనాధం లైబ్రరీ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ " చూస్తే తెలుస్తుంది. ఇంతటి మహత్కర కృషి ఒక వ్యక్తికి సాధ్యమా అని కళ్ళు చెమ్మగిలుతాయి. ఆయనొకవ్యక్తి గాదు, ఒక వ్యవస్థఅనిపించుకొంటారు. వారి తరగని విజ్ఞాన సంపత్తిని అంతా విశ్వవిద్యాలయానికి ధారాదత్తం చేశారు. వారి మాటలలోనే చెప్పాలి అంటే, "నేను అనేక సంవత్సరాలు ఆర్థిక ప్రవృత్తిలో సేకరించిన గ్రంధాలు - వందలకొలది - మాఇంటిలో నా స్వంత గ్రంధాలయం లాగా నిల్వయున్నాయి. వీటిని నేనెంతో ఉపయోగించాను. నారచనలలోను, యునైటెడ్ నేషన్స్ తరపున ఎన్నో దేశాలకు సలహా యిచ్చే కార్యకలాపాలలోను, నేను వెళ్ళి ఏర్పర్చిన అనేక కుదింపబడిన చర్చ సమీక్షలు కూడా ఇందులో ఉన్నాయి. నేను విద్యాసరస్వతిగా సతతం భావిస్తూ ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నా ఋణం కొంతగానైనా యీ త్రోవన తీర్చుకో గలిగినానని, పుస్తకాల వలన మన విజ్ఞానం ఎంతగానో ఆర్జించవచ్చునన్న అనుభవమైన భావానికి ఈ గ్రంధాలయము అంకితతుల్యం."

వారి మనస్సులో ఉన్న "నేను" అన్న పదానికి సరైన భావన ఇప్పుడు తెలుస్తుంది. హృదయ స్థానంలో ఉన్న నేను జ్ఞానతత్వ శిబిరంలో విలీనము చెయ్యడముగదా, అని మన గురు పరంపరలో, వారి తరగని విద్యాసంపత్తి దాతృత్వానికి భావితరాల వారు ఎంతో ఋణపడి ఉంటారు. ఈ కృతజ్ఞతా ప్రక్రియ ఎంతమందికిసాధ్యం?

వారి నిరంతర అక్షరశక్తి ఉపాసలో మరొక సందర్భములో అంటారు, వారు "నాహృదయ పూర్వక స్ఫూర్తికి ఒక కారణం. నాకు ఆవిద్యా శిబిరం మీదగల భక్తి, దానితో కూడిన వాత్సల్యం. నేను అనుకొన్నాను ఆ మహానుభావుని ఋణం ఏకొంతగానైనా తీర్చుకొన్నవారమవు తాము." వారి సమయములో పనిచేసిన అధ్యాపక మహనీయులంతా మహర్షులన తగ్గవారు. వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వవిద్యా లయమే ఒక మహా గురువుల ఆస్థానం. అందులో నుంచి ఉత్తీర్ణులైన వారే మరి కొంతమంది గురువులు అయ్యారు. మనము వేదవ్యాసుని వారసులం. భారతజాతి ఆయన ఎన్నటికీ మరవలేదు. భారతం, భాగవతం, ఉపనిషత్తులు, అష్టాదశపురాణాలు అందించిన మహనీయుడు. అధ్యయనం, ఆచరించడం ద్వారా కృతజ్ఞతను తెలియ జేయడం మన విధి. ఈ ఆధునిక యుగంలో గురువుగారిలో వ్యాసాంశ గోచరిస్తుంది.

వారు ప్రస్తావనచేసిన రచనావిశేషాలను క్లుప్తంగా చూద్దాం. రచన అంతా ఎంతో మనోరంజకంగా పాడింది. ఒక "LIVE - REPLAY" చూస్తున్నామా అనిపిస్తుంది. విశ్వావిద్యాలయం, దాని నైసర్గికస్వరూపము, అల్లంతదూరములో కనబడే సముద్రము, దాని ప్రకృతి శోభ, విద్యార్థుల వసతి గృహములు, గ్రంధాలయము, విద్యార్థి

కార్యక్రమాలు, ప్రవర్ధమాన విద్యార్థులు, అధ్యక్షులు, అపకమహనీయ ఉపాధ్యక్షత్రయము - ఇవన్నీ చదువుతూ ఉంటే మమకారం ఉవ్వెత్తున - సునామీలాగా లేస్తుంది. రచనలో కొన్ని సూక్ష్మాలు, ఆదర్శప్రాయక విషయాలు ఉన్నాయి వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం.

## 1. టర్నింగ్ పాయింట్

గురువుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేరడమే ఒక టర్నింగ్ పాయింటు. వారే కనుక బందరు హిందూకళాశాలలోనే చేరి బి.ఏ. చేసినట్లైతే చుక్కాని ఏదిశకు తిరిగేదో! వారి మాట అటుంచి వాణిజ్యశాస్త్రానికి ఒక మహావిద్యావేత్త రూపొందేవారు కాదు. ఆరోజుల్లో తల్లితండ్రులు దూరాలకు పంపడం ఇష్టపడేవారు కాదు, చదువులకే కాదుఉద్యోగవిషయాల్లో కూడా. సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలనే హెచ్చరిక తెలుస్తుంది. విశాఖలో టర్నర్స్ సత్రము అని ఒకటి ఉండేది. ఇప్పుడు లేదనుకోండి. మారోజుల్లో రైలుదిగి, ఊళ్ళోకి వెళ్ళి, టర్నర్స్ సత్రము దగ్గరనుంచి సిటీ బస్సు వస్తుంది, అది ఎక్కితే విశ్వవిద్యాలయంలో దిగవచ్చు అనేవారు ఈ టర్నర్స్ సత్రం విశేషమేమిటో తెలియదు.

## 2. అనుబంధ కళాశాల అధ్యాపకులకు పరిశోధనకు ప్రోత్సాహం

పరిశోధనారంగంలో గురువుగారు అగ్రగణ్యులు. వారికి ముందు చూపు ఎక్కువనే చెప్పాలి. సరాసరి పరిశోధనకు అధ్యాపకులను చేర్చు కొనక, కొంత కృషి తర్వాత వారి అభిలాష గమనించిన తర్వాత, అనుబంధకళాశాల అధ్యాపకులకు కూడా రిసెర్చి సదుపాయలను అంద జేయాలనే సత్ సంకల్పంతో 1954 లో ఒక చిన్న ప్రణాళిక వేశారు. వేసవి శెలవులలో వాల్తేరువెళ్ళి పరిశోధనా వ్యాసాలు వ్రాయటానికి. ఖర్చులన్ని అధ్యాపకుడే భరించాలి-రాను పోను రైలు ఛార్జీలు, వసతి, భోజనం ఖర్చులు వగైరా. ముందు చాలామంది ఆకర్షితులైనారు అందులో కొంతమంది నాల్గురాత్రిళ్ళు కూర్చుని నోట్సులాగానే వ్రాసేస్తే, ఒక P.hd. సంపాదించ వచ్చు అనే భావనతో. అలాంటివారు నెమ్మదిగా దిగజారుకున్నారు. నేను, మరికొందరు మిత్రులు నిలకడగా నిలిచి మూడు వేసవులు అక్కడ గడిపి వ్యాసాలు వ్రాశాము. ప్రశంసలు అందుకున్నాం. అంతే. అనుబంధ కళాశాల ఉపాధ్యాయులకు పరిశోధనా వసతి ఎందుకు? అని యూనివర్సిటీ పెద్దలు నీళ్ళు జల్లారు. పరిశోధనవలన బోధనా పటిమ పెరుగుతుంది. సరళత్వం, సూటిగా చెప్పడం మొదలగునవి అలవాటు అవుతాయి వీటి కన్నా గొప్పవిషయము - మనము వృత్తిరీత్యా ఎట్లా మసలుకోవాలి, క్రమశిక్షణ వగైరా విషయాలు తెలుస్తాయి. గురువుగారు పంక్చ్యుఆలిటీకి మారుపేరు. మూడు సం వత్సరాల సాంగత్యము లో వారి ఆప్తపూర్వ విద్యార్థులలో ఒకడినైనాను.. అదే నా అదృష్టం.

## 3. సాంఘిక స్పృహ - విశ్వవిద్యాలయము పేరు ప్రఖ్యాతులు

అధ్యాపకుడికి ముఖ్యవిధులు నాలుగు - 1)చదువు చెప్పటం 2) పరిశోధన 3) సాంఘిక స్పృహ 4) విద్యార్థులశీలం -సన్మార్గ - ఉన్ముఖం చేయడం. ఇవన్నీ విద్యాలయల్లో ఎంతమటుకు పాటిస్తున్నారో మనకందరికి తెలుసు. చదువు చెప్పడమే గగనమై పోతోంది ఈరోజులలో.

గురువుగారి కాలంలో వారు ఈ నాలుగు రంగాలలోను విద్యార్థులను ప్రభావితం చేసారు. వారి సాంఘిక స్పృహ విశ్వవిద్యాలయనికే వన్నెతెచ్చినది. వీరు తయారుచేసిన "ఎకనామిక్ అట్లాస్ ఆఫ్ ఆంధ్రా" దానిని అప్పటి కలెక్టర్ శ్రీ జె.పి.ఎస్. గ్రిన్ చూడడం, కర్నూలో దానిని అప్పటి ప్రధాని పండిత జవహరలాల్ నెహ్రూ

దానిని ఎంతో ఆసక్తి పరంగా చూడడం, ప్రశ్నలు వేయడం, మరొక సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పబ్లిక్ మీటింగ్ లో గురువుగారి ప్రతిపాదనం గురించి మట్లాడడం ఇవన్నీ విశ్వవిద్యాలయాలకు గల సాంఘిక స్పృహను తెలియ జేస్తాయి. ఇవన్నీ తమకు, విశ్వవిద్యాలయానికి వన్నె తేవడమే కాకుండా, ఒక విధంగా - విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థిగా మా కృతజ్ఞతను తెలియజేసారు అని చెప్పాలి.

## 4. క్రీమ్ బ్యాచ్, రాములు బంక్

గురువుగారి రచనలో వీటిని ప్రస్తావించడం ద్వారా వాస్తవికతకు మరింత దోహదం చేశారు. పూర్వ విద్యార్థిగా, ఒక వేళ గతాను స్మృతులను అన్నీ మరిచినా, ఈ రెండూ మరవలేరు. రెగ్యులర్ కాకపోయినా, కొన్ని సమయాలలోనైనా క్రీమ్ బ్యాచ్ భోజనం ప్రతి పూర్వవిద్యార్థి రుచి చూసిఉంటాడు. క్రీమ్ బ్యాచ్ వాళ్ళు ఎక్కడనుంచి పుట్టుకొని వచ్చేవారో సరిగ్గా మెస్ బెల్ కొట్టేసరికిసినిమా టికెట్లకి ఎగబడినట్లు ముందు వరస బల్లలో కూర్చునేవారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థులు, క్రిష్ణా జిల్లా, గుంటూరు జిల్లాల విద్యార్థులకు పెరుగు అన్నం అలవాటు. అందున మీగడతో ఆరగించేవారు. క్రీమ్ బ్యాచ్ అని కొట్టి పారేయకూడదు. ఆమధ్య మా పాత మిత్రుడు ఒకడు అన్నాడు - ఓహో వాడా, క్రీం బ్యాచ్ వాడు, నిత్యం పైజామాధారి, సదారుబ్బుడు - వాడే అబ్యాచ్ ఫస్టు! క్రీం బ్యాచ్ చాలా మంది టీచర్సుని తయారుచేసింది. ఇక రాము టీబంక్, రాత్రిళ్ళు భోజనానంతరం గేటు అవతలకు షికారు, సిగెరెట్టు ముట్టించేవాడు, కిళ్ళీ నమిలేవాడు కిళ్ళీవేసుకుని జల్సాగా తిరిగేవారు. ఆరోజుల్లో ఇంకా టేపురికార్డులు, ట్రాన్సిస్టర్లు, టివి ఉండేవి కావు. సధర్మ సదన్లో హాస్టల్ వార్డెనుగారి గది, అందులో ఒక రేడియో ఉండేది. "బినాకా గీత్ మాల" శ్రోతలు కోరిన పాటలు ప్రతి గురువారం రాత్రి 8 గం. లకు వచ్చేవి. వినడానికి చెదల పుట్టలాగా చేరేవారు. సినిమాలంటే ఊళ్ళోకి వెళ్ళాలి. ఆఅవకాశం శనివారం మాత్రమే - ఆరోజు రాత్రి భోజనాలు 11 గం. వరకూ ఉండేవి. వెళ్ళకూడదని భీష్మించుకుని కూర్చున్నవాళ్ళు సహితం - సాయం కాలం 5 గం. అయ్యేసరికి సిటీబస్సులకేసి పరుగులు తీసేవారు. ఇపుడు వినడానికి ఇవన్నీ గమ్మత్తుగా ఉంటాయి.

## 5. అధ్యాపకమహాశయులు, ఉపాధ్యక్షత్రయం

వీళ్ళ పేర్లు చదువుతూ ఉంటేనే ఒళ్ళు గగురుపాటు వస్తుంది. వందనీయులు. వందే గుదురం పరం.

("నేను, ఆంధ్ర విశ్వవిద్యాలయము" అన్న పుస్తకం శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారి కోరికపై వ్రాయబడి, అజో-విభో-కందాళం ఫౌండేషన్ వారిచే ప్రచురింపబడింది.)

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# కరెంటు పోతే కళ్ళు మూసుకుని కూర్చోవాలా?

డా. గవరసాన సత్యనారాయణ

ముందు వేసవి కాలం పోయింది. రుతు పవనాల పుణ్యమా అని భూమి చల్ల బడింది. అయినా కరెంటు కోత ఆంధ్రప్రదేశ్‌లో తగ్గలేదు. పత్రికల్లో ప్రకటించిన వార్తల ప్రకారం రోజుకి నాలుగు నుంచి ఆరు గంటలు కరెంటు నగరాల్లో పోతే, పల్లెల్లో రోజుకి 12 గంటలు కరెంటు కోత విధిస్తున్నారు. ఉచిత విద్యుత్ పొందిన రైతులు, రైతు కుటుంబ సభ్యులు కరెంటు కోతతో ఉచితంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. వేసవిలో పరీక్షకు చదువుతున్న విద్యార్థులు కిరోసిన్ దీపాలతో చదువుకుంటున్నారు. కిరోసిన్ కొనుక్కునే తాహతులేని వారు, ఉన్న ఒక్క లైటుబల్బు వెలగక చీకటిలో రాత్రిళ్ళు కాలక్షేపం చేస్తున్నారు. అందరికి విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చెయ్యాలి అన్న లక్ష్యం ప్రభుత్వానికి గాని, ట్రాన్స్‌కో అధికారులకు గాని ఉన్నట్లు లేదు. ప్రతి ఊరిలోను ఇంటర్నెట్ కియోస్కులు పెట్టినట్లు ప్రకటనలు ఇచ్చిన ప్రబుద్ధులకు, ప్రతిరోజు కరెంటు కొద్ది గంటలే ఉంటుంది అన్న గ్రహింపు లేదు. ప్రజల అవసరాలకు సరిపడా విద్యుత్‌ను ఎప్పుడు ప్రభుత్వం సరఫరా చేస్తుందో తెలియదు. మనసు ఉంటే మార్గమే ఉండదా?

బొగ్గును వాడి, లేక క్రూడ్ ఆయిల్‌ను వాడి ఆవిరి యంత్రాల సాయంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నారు. నాసిరకం బొగ్గు లభించటం వల్లన, బొగ్గు సరఫరా సరిగ్గా లేక విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలుగుతోంది. నదుల మీద ప్రాజెక్టులు కట్టి, జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసినా, వర్షాభావం వల్లనో, రైతులకు ఎక్కువ నీరు సరఫరా చేయటం వల్లనో విద్యుత్ సరఫరా సవ్యంగా జరుగుట లేదు. కృష్ణా, గోదావరి నదుల బేసిన్‌లో విరివిగా నేచురల్ గేస్ లభ్యమయినా, అది విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఆంధ్రులు వినియోగించుకోలేక పోతున్నారు. భీమవరం లో గాని, రాజమండ్రిలో గాని నేచురల్ గేస్‌ను వినియోగించుకుని విద్యుత్‌ను ఉత్పత్తి చేసే కర్మాగారాలను నిర్మించవచ్చును. పెట్టుబడి పెట్టకుండా లభించేది సూర్యరశ్మి. సూర్యుని కిరణాలతో విద్యుచ్ఛక్తిని తయారు చేయవచ్చును. దీనినే "సోలార్ పవర్" అంటున్నాం. ఒక చదరపు మీటరు స్థలంలో సూర్యకిరణాలలో 644 వాట్ల పవర్ గల శక్తి ఇమిడి ఉంది. ఫోటోవోల్టాయిక్ పేనల్సు ద్వారా ఈ సూర్య కిరణాలలో ఇమిడి యున్న శక్తిని విద్యుత్ శక్తిగా మార్చవచ్చు. ఈ మార్పిడిలో నూటికి పది వంతులు శక్తి లభ్యమయి, 64 వాట్ల పవరు మనకు లభ్యమవుతుంది. ఇంటికప్పుపై లేక డాబాలపై ఫోటోవోల్టాయిక్ పేనల్సును అమర్చి, ఇంటికి కావలసినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చును అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా మిగిలిన గృహస్థులకు సరఫరా చేయవచ్చును.

సౌరశక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చి గృహోపయోగాలకు వాడుకోవటం అన్నది ఊహకాదు. ఆచరణలో సాధ్యం అని నిరూపించిన సంస్థలు ఎన్నో ఉన్నాయి. భారత ప్రభుత్వం వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సౌర విద్యుత్ ఉత్పాదనకు పలు ప్రోగ్రాములను ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పుడప్పుడూ "సౌరశక్తిని గవర్నమెంటు ఆఫీసులలో వినియోగించాలి" అని ప్రకటనలు చేయటం తప్ప, ఆచరణ మాత్రం శూన్యం. ఏదైనా ఒక గవర్నమెంటు ఆఫీసుకు పోయి సౌర్యశక్తిని వాడి వెలిగించిన లైటు బల్బులు, లేదా గాలి పంకాలు ఉన్నాయోమో తనిఖీ చేయండి. తాశీల్దారుగారి ఆసనం పై పూర్వం తాడుతో లాగితే కదిలే పెద్ద విసన కర్రల లాంటి గాలి పంకాలు ఉండేవి. అవి ఇప్పుడు లేక పోయినా, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ ఫేనులు వచ్చాయి. కరెంటు లేకపోతే ఇవి తిరగవు. కంప్యూటర్ సాయంతో చేసే ప్రభుత్వ కార్యక్రయాలు కరెంటు లేక స్తంభించుకు పోవటం సర్వసాధారణం. ప్రభుత్వ ఆఫీసులలో ఫైళ్లు కదలాలంటే సీటులో క్లర్కు కూర్చోవాలి. ఆ క్లర్కు గాని శలవు పెట్టితే, ఆయన (లేక ఆమె) వచ్చే వరకు ఫైలు కదలదు. ఈ బాధతో పాటు ఇప్పుడు కరెంటు కోత వల్లన ఫైళ్లు కదలని బాధ జతపడింది.

సడన్‌గా కరెంటు పోతే చేస్తున్న ఆపరేషన్ ను ఆపినసర్జను గవర్నమెంటు ఆసుపత్రులలో దిక్కులు చూసిన రోజులు నాకు తెలుసు. ఇప్పుడు జనరేటర్లు కొని ఆసుపత్రి లో ఉంచినా అవి సమయానికి పని చేయవు, తక్కువ ఉష్ణోగ్రత లో నిలువ ఉంచవలసిన మందులు, వేక్సీన్లు కరెంటు లేక రిఫ్రిజిరేటర్ పని చేయకపోతే, వాటి పటుత్వం తగ్గిపోయి, రోగికి హానిని కలుగచేస్తాయి. వేసిన నాట్లు, వంగడాలు ఎండి పోకుండా రైతులు ఎలక్ట్రిక్ మోటార్ల సాయంతో నీటిని తోడి వ్యవసాయాన్ని సాగిస్తున్నారు కరెంటు కోత హెచ్చుగా ఉండటం, రోజూ కరెంటు కోత ఉండటం వల్లన వ్యవసాయం చేయటంకుదరదు. పండ వలసిన పంటలో సగం మాత్రమే దిగుబడి వస్తున్నది. ప్రధాని మన్‌మోహన్ సింగు గారు రాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశిస్తూ వ్యవసాయోత్పత్తిని రెట్టింపు చెయ్యాలని అభిభాషించారు. నీరు సరఫరా లేకుండా, విద్యుత్‌ను

ఆపి, ఆపి ఇచ్చి, పంట రెండు రెట్లు పండాలి అంటున్నారు. వాస్తవ విషయాలను పరిగణనలోనికి తీసుకుని, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలి గాని, ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తే ఎవరికి లాభం? భారత దేశంలో ఉన్న నదులను సంధానం చెయ్యటం, గార్లెండు కెనాల్‌ను నిర్మించటం, తద్వారా రైతులకు అవసరమయిన నీటిని సరఫరా చేసినప్పుడే వ్యవసాయోత్పత్తి పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో జరుపదలచుకున్న జలయజ్ఞం ఎప్పటికైనా పూర్తి అయితే ఆంధ్రా రైతులు మెరుగైన వంగడాలను మెండుగా పండించగలరు.

